# నేనూ - నా పాత్రా

ఒకరోజు రాత్రి నేను కన్ను మూయ్యగానే నా కథల్లోని ఒక పాత్ర వొచ్చి నన్ను లేపింది.

నేను నిద్ర మొహంతోనే, "ఏమిటి, ఇప్పుడొచ్చావ్ ?" అని అడిగాను.

నా పాత్ర బిక్క-మొహం పెట్టుకొని, "నన్నిట్లా చెయ్యటం మీకు న్యాయంకాదు. నన్ను సృష్టించి, నా కథంతా రాయకుండా, మధ్యలో విడిచి పెట్టటం మీకు న్యాయం కాదు. మీ రెప్పుడూ నన్నిట్లాగే చేస్తున్నారు." అన్నది.

"నేను వ్రాసేది నీ కథ కాదు. నేను రాసే కథల్లోకి కావలసిన హంశాలు నీ జీవితంలోంచి తీసుకుంటాను. మిగిలిన నీ జీవితం నా కనవసరం. నా చదువరులకు అనవసరం. వెళ్ళు. నీ జీవితం రాయించు కోవాలని ఉంటే ఈ వూళ్ళో చాలా మంది కథకులు వున్నారు. వాళ్ళ దగ్గరకు వెళ్ళు." అని మళ్ళీ నిద్రపోయాను.

ఇంతవరకు ఆ పాత్ర మళ్ళీ నామీద కంప్లెయింటు చెయ్యలేదు.

❋